నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం
12 ఆగస్టు 2024
తెలంగాణ ప్రాంతీయం



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏబిసిడిల వర్గీకరణ విజయోత్సవ సంబరాలు**



**కారేపల్లి, ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
సింగరేణి మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏబిసిడిల వర్గీకరణ విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, పాలభిషేకం చేసిన అనంతరం ర్యాలీ ప్రదర్శిస్తూ అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్, సినిమా హాల్ సెంటర్ వరకు జై ఎంఆర్పిఎస్ జైజై ఎమ్మార్పీఎస్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తూ టపాసులు కాలుస్తూ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కొనసాగిన ఉద్యమ ఫలితమే ఏబిసిడిల వర్గీకరణ అన్నారు. ఈ నెల 13న ఏబిసిడిల వర్గీకరణ -మిగతా 2లో

# ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు

- పేదలకు పుస్తకాలు నోట్ బుక్స్ వితరణ
- ట్రైసైకిల్ పంపిణీ చేసిన కమల్ పాషా
- రక్తదానం చేసిన యువకులు - జర్నలిస్టు సంక్షేమనిధి కి 5 లక్షలు



**సత్తుపల్లి, ఆగస్టు 11 (నినాదం న్యూస్)**
సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకలకు నియోజకవర్గ పరిదిలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల నుండి నాయకులు, మట్టా అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎలాంటి అర్భాటాలకు తావులేకుండా నిరాడంబరంగా జన్మదిన వేడుకలను -మిగతా 2లో

## శ్రీ సత్య సాయి సేవా సంస్థలచే
# విపత్తు నిర్వహణ శిక్షణ శిబిరం



**అల్వాల్, ఆగస్టు 11(నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్య సాయి సేవా సంస్థల డిసాస్టర్ మానేజ్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఐన ఆల్వాల్ శ్రీ సత్య సేవా మందిరం యందు గత రెండు రోజులుగా శనివారం, ఆదివారము తెలంగాణ రాష్ట్ర వివిధ జిల్లాల యువతకు డిసాస్టర్ మానేజ్మెంట్ ట్రైనింగ్ నిర్వహించారు. ఇందలో యువతకు వరదలు, అగ్ని ప్రమాదాలు , భూకంపాలు మానవ తప్పిదాలు వల్ల సంభవించే విపత్తులు వల్ల ప్రమాదాలలో ప్రాథమిక వైద్య చికిత్సలు,హార్ట్ ఎటాక్ వంటి సమయములో సిపిఆర్ వంటి ప్రాథమిక చికిత్సలు శిక్షణలో నేర్పించారు. విపత్తుల కోసం పౌర యువతను సిద్ధం చేయడానికి శ్రీ సత్య సాయి సేవా సంస్థలు క్రమం తప్పకుండా మాక్ డ్రిల్, కమ్యూనిటీ శిక్షణ, అవగాహన సేవలు నిర్వహించడమే ప్రధాన లక్ష్యం తద్వారా శిక్షణ పొందినవారిచే ఏదైనా విపత్తు సమయములో ఫలాపేక్ష లేని స్వచ్చందంగా సేవలలో ప్రతి పౌరుడు వ్యక్తిగతముగా పాల్గొనేటట్లు మానసికంగా తాయారు చేయుటయే శ్రీ సత్య సేవా సంస్థల ప్రధాన లక్ష్యం అని వక్తలు అన్నారు. నేటి శిక్షణ శిభిరంలో శ్రీ సత్య సాయి సేవా సంస్థల తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ సమానవ్యకర్త శ్రీ వాసుదేవ్ రావు, శ్రీకృష్ణ ప్రసాద్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీ సోమసుందరం, రాష్ట్ర డిసాస్టర్ మానేజ్మెంట్ కోఆర్డినేటర్ శ్రీ కృష్ణ కుమార్, మేడ్చల్ జిల్లా డిసాస్టర్ మానేజ్మెంట్ సమానవ్యకర్త శ్రీడిసి ఆనంద్, పాల్గొన్నారు.

# అందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

## రైతు సంఘం డిమాండ్

**మునగాల,ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
రేషన్ కార్డుతో సంబంధం లేకుండా వ్యవసాయ పాస్ బుక్ ప్రామాణికంగా రైతులందరికీ ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేయాలని మునగాల రైతు సంఘం మండల కమిటీ మండల కమిటీ ఆదివారం డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షుడు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశీరెడ్డిస్టాలిన్ రెడ్డిలు మాట్లాడుతూ... మొదటి విడత రెండవ విడుతలో సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు కూడా రుణమాఫీ చేయాలని, రుణమాఫీ అయిన రైతులకు తక్షణమే కొత్త రుణాలు మంజూరు చేయాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున ఎకరానికి రూ 7,500 /- లు చొప్పున రైతు భరోసా నిధులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూర స్వరాజ్యం, కిన్నెర వెంకన్న, సుంకరి పిచ్చయ్య, వెంకటాద్రి, మల్లారెడ్డి, జానకి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

## భారీ ర్యాలీ



(మొదటిపేజీ తరువాయి..)

కోసం అహర్నిశలు పోరాడి సుప్రీంకోర్టు తీర్పు వెలబడిన అనంతరం మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకుంటున్న సందర్భంగా ప్రతి ఒక్కరు స్వాగతం పలికేందుకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద అంజయ్య, సభాధ్యక్షులు బాలకృష్ణ, ఎంఎస్పి జిల్లా నాయకులు అంజయ్య, రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ స్రవంతి, ఎమ్మార్పీఎస్ నాయకులు రాములు, వీరస్వామి,ఆదేర్ల రాములు, గజ్జల శ్రీనివాస్, చిగుర్తి రవీందర్, ఆదేర్ల ఉపేందర్ ,ఆదేళ్ల విజయ్, ఆదేర్ల నాగరాజు, దామెర్ల నాగరాజు, రమేష్, వేణు, రఘు, హరీష్, సన్నీ, రాజు గురు, బాలకృష్ణ, కంపాటి రవి, సమ్మయ్య, చింతల శ్రీను, పవన్, నాగర్జున్, సాంబ, మధు, ప్రేమ్ కుమార్, చిగుర్తి అంజయ్య, గజ్జల పద్మ, మల్లిక, నిర్మల, వెంకటమ్మ, నాగమ్మ, వీరమ్మ, గంగ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి



**భీమదేవరపల్లి ఆగస్టు 11 (నినాదం న్యూస్)**

పురుగుల మందు తాగి మారుపాక రంజిత్ కుమార్ (30) అనే యువకుడు మృతిచెందిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో చోటుచేసుకుంది. మృతుని తల్లి కళావతి పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు మండలంలోని ధర్మారం గ్రామానికి కళావతికి కొడుకు, కూతురు ఉన్నారు. కుమారుడు రంజితకు ఇంకా పెళ్లికాలేదు. గత పదేళ్ల క్రితమే తండ్రి రాజయ్య చనిపోగా కొంత అప్పు అయింది. కూతురు పెళ్లి చేయడంతో ఖర్చులు, కుటుంబ పోషణ భారం కొడుకుపై పడింది. ఇటీవల పాత ఇల్లు కూల్చి రేకులతో ఇల్లు నిర్మించుకున్నారు. అన్ని కలిసి అప్పులు సుమారు 8లక్షలు వరకు కాగా మనస్థాపానికి గురయ్యాడు. తల్లి, స్నేహితులతో అప్పులు చెప్పి బాధపడేవాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం కొత్తకొండలో పురుగుల మందు కొని వీరభద్రస్వామి ఆలయం వెనుకవైపు ఉన్న ఓ బావి వద్ద తాగాడు. గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించగా అప్పటికే చనిపోయాడు. పోస్టుమార్టమ్ నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. తల్లి పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు

(మొదటిపేజీ తరువాయి..)

జరుపుకుందామని, పేద విద్యార్థులు, దివ్యాంగులు, వృద్దులను తమవంతు సహాయం అందిద్దామని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 10 మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, విద్యార్థులకు నోట్బుక్స్, వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు.









# మనువాద తత్వం వల్లనే కుల మతాల మధ్య విభేదాలు

**విద్యావంతులు మానవతావాదులు సమ సమాజ నిర్మాణంలో కుల నిర్మూలనకు పాటుపడాలి - డాక్టర్ సాయి కృష్ణ**



**అల్వాల్, ఆగస్టు 11 (నినాదం న్యూస్)**

ప్రపంచ దేశాల్లో ఎక్కడలేని విధంగా భారతదేశంలో మాత్రమే మనువాద తత్వం వల్ల కులమతాల అంతర్యం ఏర్పడి విభేదాలు సృష్టిస్తున్నాయని డాక్టర్ సాయి కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం లోతుకుంట అంబేద్కర్ విగ్రహానికి 75వ వారం జ్ఞాన మాల వేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం సీనియర్ బుద్దిస్ట్ అనంత రాజ్ ఆయనకు భగవద్గీతను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నాగ వంశ చరిత్ర ఉన్నన్ని రోజులు కులమతాల ప్రస్తావనలేదని ఈ దేశానికి ఆర్యులు వలస వచ్చిన తర్వాతనే ఈ ప్రస్తావనలు వచ్చాయని ఆయన చెప్పారు. తాను పనిచేస్తున్న పురాణ వస్తు శాఖలో కూడా ఎన్నో అధ్యయనాలు జరిగాయని ఆయన వివరించారు. భారతదేశంలో కులాల అంతరాల చిచ్చువల్ల నే పరమతాలు ప్రవేశించాయని వాటిని ఇప్పుడు మనువాదులు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. మనిషిని మనిషిగా చూడకుండా చాతుర్వర్ణాల పేరు మీద తోటి వారిని బానిసలుగా చేయడం, అస్పృశ్యులుగా చండాలుగా వర్ణించడం వలన అనేక సమస్యల కారణమవుతుందని మనువాద మూలాలను రూపుమాపడానికి నాటి బుద్ధులు, అశోకుడు, జ్యోతిబాపూలే, చత్రపతి సాహు మహారాజ్, నారాయణ గురు, పెరియార్, భాగ్యరెడ్డి వర్మ , గుర్రం జాషువా, భక్త కబీర్, రవిదాస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటివాళ్ళు ఎంతో కృషి చేశారని అని చెప్పారు . నేటికీ మనువాద మూలాలతోటే సమాజం అస్తిత్వానికి లోనవుతుందని మహానుభావుల బాటలో ప్రతి ఒక్కరు కులాల అంతరాలు తొలగించడానికి కృషి చేయాలని ఆయన కోరారు. జ్ఞానమాల కమిటీ సభ్యులు పిఎం అనంతరాజ్ , మామిడి నారాయణ, సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీ రాములు , దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి ఎల్ జి శంకర్ , పురం కన్నయ్య , ఆస శ్రవణ్ కుమార్ రాయుడులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**భీమదేవరపల్లి ఆగస్టు 11 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ఆదివారం పర్యటించారు. అనంతరం ములుకనూరు గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధులు బొజ్జపురి వెంకటయ్యను కలిసారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అలాంటి పల్లెల్లో సీపీఐ బలమున్న చోట స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను తప్పకుండా నిలబెడుతామని చెప్పారు. గ్రామాల్లో సీపీఐ అభ్యర్థులను గ్రామ వార్డులు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటీసీలుగా గెలిపించాలని కోరారు. ప్రశ్నించే గొంతుకలు ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్ కొట్టి పాక రవి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

**- మండల అధ్యక్షులు గా సురేష్ ప్రధాన కార్యదర్శి గా చక్రి ఎన్నిక**

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల ఆగస్టు 11 (నినాదం న్యూస్):**

చేవెళ్ల మండల కేంద్రంలో లేబర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికుల నూతన మండల కమిటీని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతు భవన నిర్మాణ కార్మికులు నిర్మాణ రంగంలో కీలక పాత్ర వహిస్తారని కాని వారి సంక్షేమం కోసం కృషి చేయడం లేదని అన్నారు. కార్మికులు పని ప్రదేశంలో అనేక ప్రమాదలకు గురైతున్నారని, ప్రమాదానికి గురైన కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు లేబర్ సంక్షేమ బోర్డు నుంచి లేబర్ కార్డు పొందాలని లేబర్ కార్డు ఉంటే ఏదైనా ప్రమాదం జరిగినపుడు ప్రభుత్వం అందించే భీమా వర్తిస్తుందని, అలాగే పిల్లల పెళ్లిళ్ల సమయంలో ప్రభుత్వం 30వేల రూపాయలు చెల్లిస్తుందని, ప్రసూతి పొందిన మహిళలకు కూడా డబ్బులు వస్తాయని ఇలా అనేక ప్రయోజనాలు లేబర్ కార్డు ధ్వారా కార్మికులకు అందిస్తుందని అన్నారు అనంతరం నూతన చేవెళ్ల మండల భవన నిర్మాణ కార్మికుల సంగమ్ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా సురేష్ ప్రధాన కార్యదర్శి గా చక్రి కమిటీ సభ్యులు గా 15మందిని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షా కార్యదర్శి మాట్లాడుతూ చేవెళ్ల లేబర్ అడ్డా కార్మికులకు ఎలాంటి ఇబ్బంది ఉన్న సీఐటీయూ అండగా ఉంటుందని, కార్మికులతో పనిచేయించుకొని ఎవరైనా డబ్బులు చెల్లించక పోయిన వారు తమ దృష్టికి తీసుకురావాలని వారికీ యూనియన్ గా మాట్లాడి సమస్య పరిష్కారిస్తామని అన్నారు.



# వైభవంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం

## అంగరంగ వైభవంగా నిర్వహించిన ఎర్రోని కోటాల గ్రామస్తులు





**చేవెళ్ల ఆగస్టు 11 (నినాదం న్యూస్):-**
చేవెళ్ల మండలం ఎర్రోని కొటాల గ్రామంలో హనుమాన్ ఆలయం వార్షికోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిషేకం, స్వస్తి పుణ్యాహవాచనం, గణపతి పూజ, లక్ష్మీగణపతి హెూమం ఛండీ హెూమలతో మార్మోగింది. ఆడపడుచులు సామూహిక కుంకుమార్చనలు, హనుమాన్ చాలీసా, లలితా సహస్రనామ పారాయణాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం గడప గడపల నుంచి ఆడపడుచులు నిష్టతో నైవే ద్యాన్ని వండి ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలో భాజాభజంత్రీల తో ర్యాలీగా బొడ్రాయి వద్దకు చేరుకున్నారు. బొడ్రాయి చుట్టూ ప్రదక్షి ణలు చేసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించా బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ యువకులు మాట్లాడుతూ నాలుగు ధర్మాలతో పాటు ఐదవ ధర్మమైన సమాజసేవలో అందరూ సమాజదేవో భవ అంటూ భాగస్వాములు కావాలని అన్నారు.దేవాలయం ఓ స్ఫూర్తి కేంద్రం. భారతీయ సంస్కృతి శ్రేష్టమైంది. ప్రతి ఒక్కరూ ఒక్కరూ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను, ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.



# హాస్టల్ విద్యార్థులు సమస్యలను పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్**

**చెవెళ్ల ఆగస్టు 11(నినాదం న్యూస్):-**
తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి హాస్టల్ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం రోజున సాయంకాలం వేల ఎస్సీ హాస్టల్లో , బీసీ హాస్టల్, సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు వెంటనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల స్పందించి పరిష్కరించాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలను చేస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎస్సి బాలుల హాస్టల్ అధ్యక్షుడు హరిచరణ్, కార్యదర్శి విశాల్, బీసీ హాస్టల్ బాయ్స్ కమిటీ అధ్యక్షుడు ఆదిత్య, కార్యదర్శి సందీప్ ఈ కార్యక్రమం లో సమీర్, చందు, భాష, హరి ప్రసాద్, రామ్ చరణ్, నితిన్,శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.





# గంగమ్మ తల్లి ఆలయాన్ని సింగరేణి జిఎం సందర్శన



**కారేపల్లి, ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న గంగమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం సింగరేణి సంస్థ జిఎం జాన్ బాబు సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ సంస్థ చైర్మన్ ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఈ ఆలయంతో పాటు పక్కనే ఫంక్షన్ హాల్ నిర్మాణం జరుగుతుంది. వీటిని పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో మేదరి వీర ప్రతాప్ (టోని), మల్లెల నాగేశ్వరరావు, హనిఫ్, తొగర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్వో ప్లాంట్‌ను సందర్శించిన సింగరేణి జిఎం**
కారేపల్లి మండల పరిధిలోని భాగ్యనగర్ తండలో సింగరేణి సంస్థ వారిచే గతంలో ఆర్వో ప్లాంట్ ను మంజూరు చేశారు.
ప్లాంట్ కెపాసిటీ తక్కువగా ఉండడంతో ఒక క్యాన్ నీటిని నింపడానికి అరగంట సేపు వేచి ఉండే పరిస్థితి ఏర్పడడంతో ఈ విషయాన్ని ప్లాంట్ నిర్వాహకులు రాజు గ్రామంలోని యువ నాయకులు హారూ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా సింగరేణి జిఎం దృష్టికి తీసుకెళ్లగా ఆదివారం సింగరేణి జిఎం ఆరో ప్లాంట్ ను సందర్శించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# రక్తదానం ప్రాణదానం

**- గాంధీ ఆసుపత్రి రోగుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు**

**- కేజిఆర్ గార్డెన్‌లో 100మంది దాతలు నుండి100 యూనిట్లు సేకరణ**

**చేవెళ్ల ఆగస్టు 11 (నినాదం న్యూస్)-**
రక్తదానం మరో వ్యక్తికి ప్రాణదానం చేసినట్టేనని సామాజిక కార్యకర్త రామకృష్ణ రావు అన్నారు. ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్లో సామాజిక కార్యకర్త రామారావు ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రి లో పేషంట్ల కోసం రక్తదాన శిబిరంలో ఏర్పాటు చేశారు. చేవెళ్లలోని యువత మేము సైతం అంటూ ముందుకు వచ్చి వందమందికి పైగా రక్తాన్ని దానం చేశారు. ఒక్కొక్కరి నుంచి ఒక్కొక్క యూనిట్ సేకరించారు. ఈ సందర్భంగా రక్తదానం చేయడం అంటే మరో వ్యక్తికి ప్రాణదానం చేయడమేనని, రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతో పాటు మరో వ్యక్తి ప్రాణాలు కాపాడిన వారవుతారని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.







# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**ఆళ్లపల్లి ఆగస్టు 11 నినాదం న్యూస్**
మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆళ్లపల్లి మండలానికి చెందిన ఊకే బాయమ్మ, ఈసం సరిత, చీమల రామయ్య, తాళ్లపల్లి వీరలక్ష్మి, తాళ్లపల్లి రవి, బొబ్బిలి వెంకటయ్య లబ్ధిదారులకు పినపాక ఎమ్మెల్యే శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా 2,50.000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవంలో ఎమ్మెల్యే



**అల్వాల్, ఆగస్టు 11 (నినాదం న్యూస్)**
బోనాల పండుగ సందర్భంగా యాప్రాల్ కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ వారు సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బీజేవైఎం నేషనల్ జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌహాన్‌ను కలిసిన, చేవెళ్ల నాయకులు



**చేవెళ్ల ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
బీజేవైఎం నేషనల్ జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌహాన్‌ను ఆదివారం హైదరాబాదులోని అంతర్జాతీయ విమానాశ్రయంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ సురేంద్ర శర్మ, చేవెళ్ల బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి బిజెపి యువనాయకులు వైభవ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మచ్చేందర్ రెడ్డి, పెద్దల కృష్ణ, దామోదర్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూల బొక్క అందజేసి శాలువతో సత్కరించి, స్వాగతం పలికారు.

# పోరాట ఫలితమే నేటి స్వతంత్ర భారతం

**- బిజెపి మండల అధ్యక్షుడు పృధ్విరాజ్ గౌడ్**

**భీమదేవరపల్లి ఆగస్టు 11 (నినాదం న్యూస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఆదివారం రోజు హర్ గర్ తిరంగ్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుల భవనం ముందు ఉన్న ఈ ప్రాంత స్వతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు పడాల చంద్రయ్య విగ్రహామును శుద్ధిచేసి పూలమాల వేసి వారి పోరాటాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి మాట్లాడుతూ ఎంతోమంది పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్ర భారతం అన్నారు. వారి నిస్వార్థ త్యాగాల వల్లనే నేడు ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రాలతో జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గండుసారయ్య, ఊస కోయిల కిషన్ మేకల రాజు బండారి కరుణాకర్ పొడపర్తి రమేష్ పోడేటి బిక్షపతి కంకల సదానందం బొజ్జపురి పృధ్వి దొంగల రానా లక్కిరెడ్డి మల్లారెడ్డి నాగవెల్లి సంపత్ గద్ద రాజేందర్ అలుగు భాస్కర్ పడాల ప్రభాకర్ పాల్గొన్నారు.

